## మా ఊరు రోడ్డు సమస్య తీర్చండి మహాప్రభో..

: బురదమైన రోడ్లతో అనేక ప్రమాదాలు

బద్వేలు రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త



బద్వేలు మండలంలోని భాకరాపేట రోడ్డు దారుణంగా మారింది. అసలే గుంతలో ఏమైనా ఈ రోడ్లతో ఇటీవల కురిసిన వర్షాలకు బురదమైయ్యాయి. దీంతో ఈ రోడ్డుపై ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారుల పరిస్థితి ఘోరంగా తయారైంది. పలుచోట్ల ద్విచక్ర వాహనాలు ధరలు కింద పడ్డ సంఘటనలు అన్నేక ఉన్నాయి. గత కొంతకాలంగా ఇదే పరిస్థితి అక్కడ ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్నారు. గుంతలమయంగా మారిన ఈ రహదారిలో 20 నిమిషాల ప్రయాణ సమయం 45 నిమిషాలకు పైగా పడుతోందనీ వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలవడంతో అవి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా రోడ్ల మరమ్మతులపై అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వీడి రోడ్లు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.


# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 09 డిసెంబర్ 2025


## నష్టపోయిన ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

దువ్వూరు, డిసెంబర్ 08, ప్రభాతవార్త:



ఇటీవల వివిధ తుఫాన్ లు రావడంతో జిల్లాలోను, దువ్వూరు మండలంలోనూ ఉల్లి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని కడప జిల్లా రైతు సేవా సమితి అధ్యక్షుడు ఏవి రమణ అన్నారు. సోమవారం దువ్వూరు తహసిల్దార్ కార్యాలయంలో ఉల్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తహసిల్దార్ సంజీవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల రైతులు పూర్తిగా నష్టపోయారని అలాగే గిట్టుబాటు ధర లేక ఉల్లి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హెక్టారుకు 50 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారని రెండు నెలలు అయినా ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం రాలేదన్నారు. ఇచ్చిన హామీని అమలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేపీ ఉల్లి రైతుల సమస్యలపై ఈనెల 15న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టామని ఈ కార్యక్రమానికి ఉల్లి రైతులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి సభ్యులు కృష్ణయ్య, రాఘవేంద్ర, పట్టాభి రామయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం కోసం కదంతొక్కిన విద్యార్థులు



జిల్లా కేంద్రం కోసం ఇంటర్, డిగ్రీ విద్యార్థుల ర్యాలీ



మూడోరోజుకు చేరిన జిల్లా కేంద్ర నిరాహార దీక్షలు

రాజంపేట డిసెంబర్ 8 ప్రభాతవార్త

జిల్లా కేంద్రం కోసం ఇంటర్, డిగ్రీ విద్యార్థులు వందలాదిమంది కదం తొక్కారు. రాజంపేట జిల్లా కేంద్రం సాధన సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిగ్రీ కాలేజ్ దగ్గర నుంచి భారీ ఎత్తున ర్యాలీతో నినాదాలు చేస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. విద్యార్థులతో ప్రజలు కూడా జత కలిశారు. స్వచ్ఛందంగా ప్రజలు జేఏసీ నాయకులతో రాజంపేట సబ్ కలెక్టర్ గారి కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని గ్రీవెన్స్ సెల్ లో వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వానికి జిల్లా కేంద్రం చేసే విధంగా కృషిచేయమని విద్యార్థులు జేఏసీ నాయకులు కోరడం జరిగింది. ఈ విషయాన్ని సబ్ కలెక్టర్ భావన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాను జేఏసీ నేతలకు తెలియజేసారు. జేఏసీ సభ్యులు విద్యార్థులు సబ్ కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. జేఏసీ సభ్యులు పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, చిట్వేల్ రవి కుమార్, బాబు, రాజశేఖర్ నాయక్, చల్లా సుధాకర్, శ్రీనివాసులు నాయుడు, హరీశ్, అలీ, ఈశ్వరయ్య, రాజశేఖర్ నాయక్, డిఎస్ రావు, సికిందర్, విద్యార్థి సంఘ నాయకులు విద్యార్థులు, విద్యార్థినిలు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రజల ఆకాంక్షల మేరకు అన్ని అర్హతలు కలిగిన రాజంపేటనే అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సాధన సమితి నిర్వహిస్తున్న కార్యక్రమానికి రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

పీజీఆర్ఎస్ లో నిరక్ష్యం వహించిన వారిపై చర్యలకు ఆదేశం..

ఇరువురి సస్పెన్షన్, ఇద్దరికి చార్జ్ మెమోలు జారీ..

అర్జీదారులకు సరైన సమాధానాన్ని అందించండి,..

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి..

కడప డిసెంబర్ 8 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ఈ వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవనం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులందరూ తప్పనిసరిగా హాజరై వారి పరిధిలో అందిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరవ్వని జిల్లా అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిరక్ష్యం వహించిన క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం నిమిత్తం పరిశీలన చేయకుండా.. సమస్యలకు సంబంధంలేని డాక్యుమెంట్లను, ఫోటోగ్రాఫ్ లను అప్లోడ్ చేసినా.. ఎండార్స్మెంట్ రిపోర్టులు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా కడప మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సరోజినీ నగర్ వార్డు శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, సింహాద్రిపురం తాహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ / కంప్యూటర్ ఆపరేటర్ లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ. సింహాద్రిపురం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కి, అలాగే ఏడి సర్వే ల్యాండ్స్ రికార్డుల కార్యాలయ పరిధిలోని విలేజ్ సర్వేయర్ లకు చార్జ్ మెమోలను జారీ చేస్తూ, ఖాజీపేట మండలం ఎస్.హెచ్.ఓ.పై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## నాణ్యమైన పరిష్కారం చూపాలి

కడప డిసెంబర్ 08 ప్రభాతవార్త :



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభాభవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో పాటు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడు తూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిరక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

## నాణ్యతతో పరిష్కారం చూపాలి

రాయచోటి, డిసెంబర్ 08: ప్రభాతవార్త



పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

## మండలాల విలీనంపై జిల్లా కలెక్టరుకు వినతిపత్రం

సిద్ధవటం డిసెంబర్ 8 ప్రభాతవార్త



సిద్ధపటం, ఒంటిమిట్ట మండలాలు అన్నమయ్య జిల్లా రాయచోటిలో విలీనం చేయడంపై మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కడప జిల్లా కలెక్టరు చెరుకూరి శ్రీధర్కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ తల్లి బిడ్డలను, వేరు చేసినట్లు కడప జిల్లాలో ఉన్న రెండు మండలాలను అన్నమయ్య జిల్లాలో విలినం చేయడం పట్ల ప్రజలు రగిలిపోతున్నారని రెండు మండలాల ప్రజల తరుపున ఈ రోజు ప్రజా సమస్యల పరిష్కారిక వేదికలో జిల్లా కలెక్టర్కి మనఊరికోసం స్వచ్ఛంద సంస్థ తరుపున వినతి పత్రం సమర్పించి సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లా నుండి, అన్నమయ్య జిల్లాలో విలీనం చేయడం వలన ప్రజలు పడే ఇబ్బందులను, కడప నగరానికి అతి చేరువలో ఉన్న రెండు మండలాలను యధావిధిగా కడప జిల్లాలో విలీనం చేయాలని కలెక్టరుని కోరినట్లు తెలిపారు. రెండు మండలాలు కడప జిల్లాలో విలీనం చేసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సామల చెంగ య్య, పసుపులేటి రామక్రిష్ణ, శ్రీరాందాసు గిరి, హరి,క్రిష్ణయ్య మరియు చేనేత కార్మికులు, మండలంలోని పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## టిటిడి కళ్యాణ మండపని త్వరీతగతిన పూర్తి చేస్తాం

పులివెందుల, డిసెంబర్ 8, ప్రభాత వార్త :



పులివెందుల నియోజకవర్గంలోని టీటీడీ కల్యాణ మండపాలను బీజేపీ నేత, టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భం గా పులివెందుల టీటీడీ కల్యాణ మండపం వద్ద వారికి కూటమి నాయకులు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర మార్క్ ఫైడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర రెడ్డి, పులివెం దుల మండల అధ్యక్షుడు వై.నవీన్, తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి, సాయి కృష్ణా రెడ్డి, మ భాను ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కళ్యాణ మండప మరమ్మతుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ ,టీడీపీ నాయకులు టీటీడీ కల్యాణ మండపాలను వెంటనే పూర్తి చేయాలని టీటీడీ కల్యాణ మండపాలు 80 శాతం పూర్తి అయ్యినాయనీ మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనీ సామాన్య, మధ్యతరగతి భక్తులు ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో అధిక ధరలు వెచ్చించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో శుభకా ర్యాలు జరుపుకునే అవకాశం కల్పించడానికి మరియు హిందూ ధర్మ ప్రచారానికి ఈ మండపాలు ఎంతో అవసరం అని కావున దయచేసి చొరవ తీసుకుని, నిలిచిపోయిన అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయించి భక్తులకు అందుబాటులోకి తేవాలని భాను ప్రకాష్ రెడ్డి నీ కోరారు. ఇందుకు భాను ప్రకాష్ రెడ్డి స్పందిస్తూ త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకొని పేదలకు అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తున్నానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియా సమావేశంలో భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ టీటీడీ కళ్యాణ మండపాలను త్వరలోనే పూర్తి చేసేందుకు కృషి చేస్తానని మొత్తం రాష్ట్రంలో 274 కళ్యాణ మండపాలు ఉన్నాయి అని వాటిలో కొన్ని శిథిలావస్థలో ఉండటం దురదృష్టకరమని అన్నిటిని పూర్తి చేసేందుకు బోర్డు సమావేశంలో చర్చించేం దుకు కృషి చేస్తానన్నారు. పరకామణి కేసులో పులివెందుల ప్రాంత వాసే చిన్న దొంగతనం అంటూ వెనకేసుకొరావడం దురదృష్టకరమని దొంగతన ము ఎంతదైనా దొంగతన మేనని జగన్మోహన్ రెడ్డి ఇలా మాట్లాడడం సభవు కాదన్నా రు. పులివెందుల లో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్కు ఎందుకు బిల్లులు మంజూరు కాలేదో సమగ్ర నివేదికను తెప్పించుకుని ఈవో దృష్టికి తీసుకెళ్లి బిల్లులు మంజూరు అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు ,ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

నిమ్మనపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త



విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను నిమ్మనపల్లి విద్యాశాఖ ఆధ్వర్యంలో భవిత కేంద్రం నిమ్మనపల్లి నందు ఈ రోజు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భం MEO పద్మావతి మాట్లాడుతూ సాధారణ పిల్లలతో సమానంగా దివ్యాంగ పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరుకున్నారు MEO2 నారాయణ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల తల్లితండ్రులు ప్రభుత్వం తరపున ఇచ్చే అన్ని సదుపాయాలను వినియోగించుకొని వారిని అభివృద్ధి పరచాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు గుర్రప్ప, MEO కార్యాలయం సిబ్బంది నరసింహులు, సౌజన్య, పద్మనాభం, భవిత కేంద్రం సిబ్బంది సురేష్, అనురాధ, న్యామత్ బీ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. దివ్యాంగుల విద్యార్తుల చే కేక్ కట్ చేయించి వారిలో ఆత్మ స్థైర్యం నింపారు, ఈ కేంద్రము లో చదువుతూ 10వ తరగతి పాస్ అయిన విద్యార్థిని అభినందించడం, అలాగే విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది.

## ఘనంగా కలర్స్ డే వేడుకలు

వేంపల్లె :డిసెంబర్:08:(ప్రభాత వార్త)



స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో కలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. సోమవారం విధ్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. చిన్నారుల ప్రసంగాలు, నృత్యాలు మరింత ఆహ్లాదకరంగా నిలిచాయి. కరెస్పాండెంట్ హజరై వీరి సృజనాత్మకతను ప్రోత్సాహించారు. ఇలాంటివి విద్యను ఆసక్తికరంగా నేర్చుకోవడంలో తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజంపేట జిల్లా అయ్యేవరకు విశ్రమించేదే లేదు

జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర సాధనకు ముందుకు

టిడిపి అసెంబ్లీ ఇంచార్జి జగన్మోహన్రాజు



టిడిపి కార్యాలయంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు

రాజంపేట డిసెంబర్ 8 ప్రభాతవార్త

జిల్లా కేంద్రం కాకుండా గతంలో చేసిన కుట్రలను భగ్నం చేయాలని, రాజంపేట జిల్లా అయ్యేవరకు విశ్రమించేదే లేదనీ, న్యాయపరంగా రాజంపేట అన్ని విధాల జిల్లా కేంద్రానికి అర్హత ఉందని టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు. జిల్లా కేంద్రం కోసం ప్రతి ఒక్కరూ తమ నినాదాన్ని ప్రభుత్వానికి వినిపించాలనీ, ప్రతి ఇంటి నుండి రాజంపేట జిల్లా కేంద్రానికి మద్దతు కావాలను పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాల బాగు కోసం కలిసి నడవాలనీ, స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకువెళ్దాం అని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రం సాధనకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తరిగోపుల లక్ష్మీనారాయణ, సంభావు వెంకటరమణ, ప్రభాకర్, రవీంద్ర, పూల భాస్కర్, వర్ధిపోయిన సుధాకర్ బాబు, మేడికొండ రవికుమార్ నాయుడు, దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, సంజీవరావు, తలిశెట్టి రమేష్, నాయక్, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, టీ సంజీవరావు, నాగినేని నాగేశ్వరరావు నాయుడు, తల్లపునేని శ్రీనివాసులు నాయుడు, గల్లా సుధాకర్, పబ్లిశెట్టి సుబ్రమణ్యం, కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పరుశురాం, టిఎన్ఎస్ఎఫ్ శివ, రాంనగర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను పరిష్కరిస్తాం..

కడప కార్పొరేషన్ డిసెంబర్ 8 ప్రబాత వార్త:



కడప నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ ఎన్. మనోజ్ రెడ్డి సోమవారం కడప నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర ప్రజల నుండి అందిన పలు ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటిపై సంబంధిత శాఖాధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలు ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. ఏ విభాగానికి సంబంధించిన సమస్యైనా తక్షణమే స్పందించి, నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్, ఎస్ ఈ చెన్నకేశవ రెడ్డి , డెప్యూటీ కమిషనర్ రాంబాబు, సిటీ ప్లానర్ శ్రీమతి శైలజ, హెల్త్ ఆఫీసర్ శ్రీ రమేష్, ఈ ఈ లు విజయ్ కుమార్ రెడ్డి, ధనలక్ష్మి, రెవెన్యూ ఆఫీసర్ కన్నయ్య, డిఈఈలు మణి గోపాల్ రెడ్డి, దిల్షాద్, పాల్గొన్నారు.

## ప్రధానితో మాట్లాడే అవకాశం

రాయచోటి డిసెంబర్ 8 ప్రభాతవార్త



బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ప్రధాన మంత్రిని మోది నేరుగా మాట్లాడే కార్యక్రమం 'పరీక్షా పే చర్చ-2026'లో పాల్గొనేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్నట్లు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం డైట్ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించి, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో 6 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొనవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ 1,డిసెంబర్ 2025 నుంచి ప్రారంభమై జనవరి 11 వరకు కొనసాగుతుందన్నారు. చర్చలో పాల్గొనదలుచుకున్నవారు innovateindia1.mygov.in వెబ్సైట్ను సందర్శించి Participate Now బటన్పై క్లిక్ చేసి విద్యార్థి / ఉపాధ్యాయుడు / తల్లిదండ్రుడు అనే ఎంపికను ఎంచుకుని మొబైల్ నంబర్ లేదా ఈ-మెయిల్ ద్వారా లాగిన్ అయి తమ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇచ్చిన థీమ్స్ లలో ఒకదానిని ఎంచుకొని 500 అక్షరాలలోపు ఉండే విధంగా ఒక ప్రశ్న లేదా అభిప్రాయాన్ని తెలపాలన్నారు. వాటిలో ఉత్తమ ప్రశ్న లేదా అభిప్రాయాన్ని ఎంపిక చేస్తారని, అలా ఎంపికైన అభ్యర్థులకు ప్రధానితో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహ రెడ్డి, అధ్యాపకులు శివ భాస్కర్, గిరిబాబు యాదవ్, ఆంగ్ల ఉపాధ్యాయులు పరశురాం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి మహిళా మండలి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

కలసపాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

వాసవి మహిళా మండలి అధ్యక్ష, కమిటీ, సలహా కమిటీ సభ్యుల పదవి ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక అమ్మవారి శాలలో సోమవారం ఘనంగా జరిగింది. మహిళా మండలి అధ్యక్షురాలు తుమ్మలపెంట సత్యవతమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పెద్ద శ్రేష్టి భవనాసి రమణయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్, యువజన సంఘం అధ్యక్షుడు జాలాది రవీంద్ర కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వాసవి మహిళా మండలి నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన చాటకొండు సరోజను, మరో నలుగురిని ప్రధాన కమిటీ సభ్యులుగా, మరో 12 మందిని సలహా కమిటీ సభ్యులుగా ఎన్నుకొని వారితో ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.



## రిటైర్డ్ బిల్ కలెక్టర్ గురయ్య మృతి బాధాకరం

**పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి కు చెందిన టిడిపి నాయకుడు జనార్ధన్ తండ్రి రిటైర్డ్ బిల్ కలెక్టర్ తోట గురయ్యా(85) ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి సోమవారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాగడ సానుభూతి వ్యక్తపరిచారు. అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గురయ్య మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయనతోపాటు మాజీ శ్రీశైలం బోర్డు మెంబర్ సీతా వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, టిడిపి నాయకులు శంకర్ రెడ్డి, మోలాలి, రామయ్య తదితరులు హాజరయ్యారు.

## ఏఐటీయూసీ జిల్లా 12వ మహాసభలు

**పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



కార్మిక సమస్యలపై, కార్మిక చట్టాల సవరణ ఆపాలని ఏఐటియుసి జిల్లా మహాసభ కరపత్రాలు ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య, సహాయ కార్యదర్శి కేశవ లు సోమవారం ఆవిష్కరించి, మండలంలోని ప్రతి కార్మికుడు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పోరుమామిళ్ల మండల నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్నారు. కార్మికుల జీతాలు పెంచి వారికి చట్టబద్ధత కల్పించి కార్మికులకు ఆదుకోవాలని తదితర సమస్యల పైన కడప జిల్లా ఏఐటీయూసీ జిల్లా 12వ మహాసభలు జనవరి 25 ,26,27 తేదీల్లో కడపలో జరుగుతున్నాయి. ఈ మహాసభలకు మండలంలోని ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నాగేష్, వర్కర్లు బాలయ్య, సాల్మన్, ఓబులమ్మ, శారద, రాయలమ్మ, అధిక సంఖ్యలో కార్మికుల్లో పాల్గొన్నారు.

## దగ్గుపాటి రామలక్ష్మమ్మ భౌతిక కాయానికి నివాళులు

**పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

పోరుమామిళ్ల మండలం చల్లగిరిగల పంచాయతీ . మంగ నపల్లి గ్రామానికి చెందిన దగ్గుపాటి రామలక్ష్మ మ్మమ్మ గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి , వైసీపీ నాయకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ లు వారి పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వృద్ధాశ్రమంలో వైద్య పరీక్షలు

**కలసపాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**




జాతీయ వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కార్య క్రమంలో బాగంగా సోమవారం కలస పాడు పద్మావతి మహిళ మండలి వృద్ధాశ్రమంలో 25 వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. శైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో 4 గురు వైద్య నిపుణులు పాల్గొన్నారని కంటి వైద్యనిపుణులు గౌరీ ప్రియ, జనరల్ మెడిసిన్ నాగయ్య, దంత వైద్యులు కళ్యాణ చక్రవర్తి, చెవి, ముక్కు, గొంతు వైద్యులు ముని మహేష్ బాబు పాల్గొన్నారు. 25 మందికి వృద్ధులకు పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. తదనంతరం వృద్ధులు పడుకొనే గదులు, వంట గది, పరిసరాలు పరిశీలించారు. అందరూ సమయానికి వేడి ఆహారం తీసుకొని సమయం తప్పకుండా మందులు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆశ్రమం సూపరింటెండెంట్ వెంకటరెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ స్వాతి, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, నవీన్ కుమార్, లక్ష్మీ, స్వాతి, హేమ, విజయలక్ష్మ ఆశ లు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వండి

**కలసపాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



గ్రామ సచివాలయ ఉద్యోగులు డిపార్ట్మెంట్ విధులు, వివిధ రకాల సర్వేలతో మానసిక ఒత్తిడి గురి అవుతున్నారని, అధిక పని భారం కల్గిన వారికి బిల్వోవిధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కలసపాడు మండలం తహసీల్దార్ మధుర వాణిను సోమవారం కలిసి యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేశ్వర రెడ్డి వినతిపత్రం అందించి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర రెడ్డి మాట్లాడుతూ బి ల్వో విధులు సచివాలయ ఉద్యోగుల తో పాటు అర్హత కల్గిన 13 రకాల డిపార్ట్మెంట్ వారికి కూడ కేటాయించాలని, లేకుంటే బిల్వో విధులు నిర్వర్తించే వారికి వారి డిపార్ట్మెంట్ విధుల నుండి మినహాయింపు ఇచ్చేలా చర్యలు తీసుకోమని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మధుర వాణి సానుకూలంగా స్పందించి, సచివాలయం లో పని భారం కల్గిన ఉద్యోగులు మా దృష్టి కి విజ్ఞప్తి చేస్తే, అటువంటి వారికి బి ల్వో విధుల నుంచి మినహాయించి ఇతరులకు కేటాయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలసపాడు డిజిటల్ అసిస్టెంట్ సగిలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం.

**వేంపల్లె: డిసెంబర్ :08:(ప్రభాత వార్త)**



రాష్ట్ర ప్రజల అభివృద్ధి దేయంగా పెట్టుకుని పార్టీలకు అతీతంగా సీఎం సహాయనిధి ని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేస్తున్నారని వేంపల్లి మండల పరిశీలకులు రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం వల్లపు కుమారికి ఆయన సీఎం సహాయనిది చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లి పట్టణం లోని వల్లెపు కుమారి రెండు నెలల క్రితం ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. పేదింటి మహిళ కావడంతో ప్రతిరోజు కూలి పనికి వెళ్లేదన్నారు.ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. ఆమె కుటుంబానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ కుటుంబానికి పెద్ద కొడుకుగా, ఆసరాగా, సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందజేశారన్నారు. మహిళా కళ్ళల్లో ఆనందం చూసి, ఈ వచ్చిన డబ్బుతో కొన్ని నెలలైనా పోషణ చేసుకోగలను అని ఆమె తెలిపారు అన్నారు. టిడిపి మైనార్టీ మహిళ, షేక్ రజియా, సహకార కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, టిడిపి నాయకుడు గౌస్ (ముండోడ్ )గిరి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి 50 కుటుంబాలు చేరిక..

**వేంపల్లె: డిసెంబర్ 08 (ప్రభాత వార్త)**



స్థానిక సంస్థలు వస్తున్న నేపథ్యంలో వైసిపి, కాంగ్రెస్ పార్టీల నుండి టిడిపి పార్టీలోకి దాదాపు 50 కుటుంబాలు చేరారు. దీంతో పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఆయా పార్టీల నుండి టిడిపిలోకి చేరిన నాయకులు, కార్యకర్తలు అందరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. సోమవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో వైసీపీ నేతలు కటిక నాగరాజా, అలవలపాడు సంటెన్న, కాంగ్రెస్ నేత ఆరుశేర్ల సుబ్బరాయుడుతో పాటు వారి అనుచరులు టిడిపిలో చేరారు. ఈసందర్భంగా పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనను చూసి ఆయా పార్టీల నుండి టిడిపిలోకి చేరడం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల ముస్లిం మైనార్టీ నేతలు పార్టీలో చేరగా ప్రస్తుతం బలిజ సంఘం, వడ్డేర సామాజిక వర్గం పార్టీలో చేరడం జరిగిందని చెప్పారు. నియోజక వర్గం లోని వేంపల్లె మండల సమస్యలను కూడ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని చెప్పారు.

## మాధక ధ్రవ్యాలు వినియోగిస్తే చర్యలు తప్పవు

**గుర్రంకొండ, డిశెంబర్ 8, ప్రభాతవార్త**




స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి జెడ్పిహై స్కూల్లోని విధ్యార్దులను సందర్శించి ఇద్దరు విధ్యా సంస్థల విధ్యార్దులతో సంయుక్త సమావేశము నిర్వహించారు. సోమవారం జూనియర్ కళాశాల ఆవరనలో గంజాయి, మాదకద్రవ్యాలు, బాల్యవివాహాలు, పిఒసియస్ఒకేసులు, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదతర అంశాలపై అవగాహన కల్పించారు. విధ్యార్ధులకు చట్టపరమైన పరిజ్ఞానం, భద్రతాజాగ్రత్తలు, మరియు సామాజిక భాధ్యతలపై స్పష్టమైన సూచనలు అందించారు. విధ్యార్దుల్లో చట్టాల పట్ల అవగాహన పెంపొందించి, సమాజంలో భద్రతాయుత ప్రవర్తనకు ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాలక్రిష్ణ, ఎఎస్ఐ బొజ్జినాయక్, స్టేషన్ సిబ్బంది, ఉపాధ్యాయులు సిబ్బంది, ప్రజలు, విధ్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంకొండను మదనపల్లి డివిజన్‌లో వుంచాలని వినతి

**గుర్రంకొండ, డిశెంబర్ 8,ప్రభాతవార్త**

సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు సంయుక్త కలెక్టర్‌లను గుర్రంకొండ నాయకులు కందుల గుణశేకర, శేషాద్రినాయుడు తదితరులు కలిసి మదనపల్లి డివిజన్‌లేనే గుర్రంకొండ మండలాన్ని ఉంచాలన్నారు. అలా కాకుండా పీలేరు డివిజన్‌లో వేస్తే ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేయడమే అని వారికి వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెల్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా పరసా అమర్‌గుర్రంకొండ టమోటా మార్కెట్ రైతుల వద్ద మండీలవారు అధిక దోపిడీ చేస్తున్న విషయాలపై ఫిర్యాదు చేయడం జరిగింది. దోపిడీ చేస్తున్న విషయాలపై ఫిర్యాధు చేయగా వెంటనే స్పందించిన సంయుక్త కలెక్టర్ సంభందిత అధికారులను పిలిచి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్లి ఆనందరెడ్డి, బత్తులూరు వెంకటరమన పాల్గొన్నారు.

## ప్రమాదంలో సీనియర్ అసిస్టెంట్ కుమారి మృతి

**తొండూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



మండలపరిదిలోని మదూరు గ్రామ సమీపంలో లారీ, ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో తొండూరు తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ జి.కుమారి అక్కడికి అక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న SI ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆమెమృతి చెందడం పట్ల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది కన్నీటి పర్యంతమయ్యారు.

## వాహనంతో సహా ఎర్రచందనం స్వాధీనం

**పీలేరు డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



చందన దుంగలు చూపుతున్న దృశ్యం

పీలేరు అటవీ శాఖ పరిధిలో వాహనం సహా ఎర్రచందనం దుంగల స్వాధీనం చేసుకున్నట్లు డీఎఫ్ఓ శ్రీనివాసులు సోమవారం తెలిపారు ఆయన కథనం మేరకు విజనల్ అటవీశాఖధికారి, సంచారదళ నిఘా విభాగం, పీలేరు వారికీ రాబడిన సమాచారం మేరకు తలకోన అటవీ ప్రాంతం నుంచి రొంపిచర్ల పులిచెర్ల మార్గంలో ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతోందని ముందుగా అందిన రహస్య సమాచారం మేరకు సోమవారం ఉదయం పులిపెర్ల వద్ద నిఘా ఏర్పాటు చేసి నికిలి చేపట్టారు రొంపిచర్ల వైపు నుండి వచ్చిన వాహనం ఆపకుండా వేగంగా దూసుకెళ్లింది సిబ్బందితో వెంబడించగా పులిచెర్ల సమీపం రెడ్డివారి పల్లి వద్ద కారును ఆపిన దుండగులు చీకట్లో పారిపోయారు పారిపోయినాడు. సదరు వాహనం వాహనాన్ని పరిశీలించగా అందుత ఆరు (6) విర్రచందనం దుంగలు ఉన్నాయి. పట్టుబడిన ఎర్రచందనం దుంగలి బరువు 87 కేజీలు కాగా వాటి విలువ సుమారు కాగా పట్టుబడిన వాహనం విలువ సుమారు 1,31,000/ ఉంటుందని శ్రీ నివాసులు, డివిజనల్ శాఖధికారి, సంచారదళ నిఘా విభాగం, చంద్రశేఖర్, సిబ్బంది, ప్రొటెక్షన్ వాచార్లు పాల్గొన్నారు.

## 11న మండల సర్వసభ్య సమావేశం

**చాపాడు. డిసెంబర్ 8.ప్రభాతవార్త :**

స్థానిక పరిషత్ కార్యాలయ సభాభవనం నందు ఈనెల 11న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లుమండల పరిషత్ అభివృద్ధి అధికారి వీర కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు వారి శాఖలకు సంబంధించి సమగ్ర నివేదికతోహాజరు కావలెను కోరారు.

## భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

**మైదుకూరు, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యం లో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించారు ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి జి చంద్ర జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇంటి జాగా కోసం సంవత్సరాలు బడి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పట్టించుకోకపోవడంతో శనివారం రోజు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి పేదలు గుడిసెలు వేసుకున్న సందర్భంగా రెవెన్యూ సిబ్బంది వీఆర్వో ఆర్ఐలు వచ్చి అభ్యంతరాలు తెలిపి వెళ్లడం జరిగింది. అయితే అదే రోజు రాత్రి ఆక్రమణదారులు ట్రాక్టర్లు దోజర్లు పెట్టి వంక పరంబోకు ప్రభుత్వ భూములను చదును చేస్తే వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే రెవెన్యూ అధికారులు కుమ్మక్కై భూ కబ్జాదారులకు వంత. పలుకుతున్నారని అలాకానిపక్షంలో వెంటనే సర్వేర్ తో ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి అంతా సర్వే చేసి బోర్డులు పెట్టాలని అలా కాని పక్షంలో భూ పోరాటానికి తగ్గేది లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో బయటకు వచ్చి వెంటనే సర్వేర్ తో ప్రభుత్వ భూమిని అంతా సర్వే చేసి బోర్డు వేస్తామని అలాగే ఆక్రమణదారులపై కేసులు నమోదు చేస్తామని ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామని ఇంకా లబ్ధిదారులు ఉంటే వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శ్రీరాములు,నియోజకవర్గ సహాయ కార్యదర్శ షావలి, పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు, దువ్వూరు మండల కార్యదర్శి రవి, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు బాలసుబ్బయ్య, వీరయ్య, జయరాజు, బాలయ్య, పుల్లయ్య, విజయలక్ష్మి, నిజం, రామారావు, ఓబులమ్మ, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత గ్రంథాల ప్రచారం

**జమ్మలమడుగు, డిసెంబరు 8, ప్రభాతవార్త:**



త్రైత సిద్ధాంతం – ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం పెద్దముడియం మండలం లోని పెద్దపసుపుల గ్రామంలో ఇంటింటా త్రైత సిద్ధాంత భగవద్గీత, త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా దేవాలయాల నిజ అర్థం తెలియబడుతుందని ఏడు గోపురాలు, ఏడు ద్వారాలు, ధ్వజస్తంభం, గంట, ప్రదక్షిణములు మొదలగు వాటికి సంబంధించిన రహస్య జ్ఞానం తెలియబడుతుందని రహస్య జ్ఞానం తెలియబడుతుందని శరీరం దేవాలయమైతే అందులో ఉన్న ఆత్మను దేవుడిగా తెలుసుకోవడమే నిజమైన జ్ఞానం అని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ అధ్యక్షుడు సభ్యులు రంగ నాయకులు, రామకృష్ణ, నరసింహా, నాగరాజు, రమణ, చలపతి, వెంకటరెడ్డి, మల్లేశ్వరి, అమరావతిలు పాల్గొన్నారు.

## టైలింగ్ పాంట్ ఎత్తు పెంచేందుకు ప్రయత్నిస్తున్న యుసిఎల్ అధికారులు

**పులివెందుల , డిసెంబర్ 8 ప్రభాత వార్త :**



నియోజకవర్గంలోనీ వేముల మండలం యూసీఐ ఎల్ కర్మాగారంకు చెందిన టైలింగ్ పాండ్ ఎత్తు పెంచేందుకు యుసిఎల్ అధికారులు ప్రయత్నించ డంతో టైలింగ్ పాంట్ వద్ద గస్తీ కేకే కొట్టాల గ్రామానికి చెందిన ప్రజలు నిన్న రాత్రి నుంచి పనులు జరగనివ్వకుండా గస్తీ కాస్తున్నారు. దీనితో కే కె కొట్టాల వద్ద ఉన్న టైలింగ్ పాంట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎత్తు పెంచేందుకు ఎట్టి పరిస్థితులలో ఒప్పుకోమనీ కేకే కొట్టాల గ్రామస్తులు ఆందో ళనకు దిగారు.గ్రామస్థులకు మద్దతుగా నియోజక వర్గ ఇన్చార్జి బిటెక్ రవి ఆదేశాలతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పార్థ సారథి రెడ్డి ,మబ్బుచింతల పల్లి శ్రీనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు సూదన్ రెడ్డిలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేకే కొటాల గ్రామస్తులకు పూర్తి న్యాయం చేసిన తర్వాతనే టైలింగ్ పాంట్ ఎత్తును పెంచుకునేం దుకు అనుమతి ఇస్తాం అని లేకపోతే నిర్మాణ పనులు చేయడానికి ఒప్పుకోమని వారు యురేనియం అధికారుల తీరు పై మండిపడ్డారు. టైలింగ్ పాంట్ ఎత్తు పెంచేందుకు యురేనియం అధికారులు అనేకసార్లు మాయ మాటలు చెప్పారనీ 150 ఎకరాల్లో ఉన్న టైలింగ్ పాంట్ ఇప్పటికే 380 మీటర్ల ఎత్తు పూర్తి అయింది అని 2019లో మరొక చోట ఐదు ఎకరాలలో టైలింగ్ పాంట్ ఏర్పాటుకు ప్రయత్నం చేశారని కానీ అది కుదర లేదన్నారు. కేకే కొట్టాల గ్రామ ప్రజలకు పూర్తి న్యాయం చేస్తేనే ఎత్తును పెంచడానికి సహకరిస్తామ న్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పులివెందుల నియో జకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి త్వరలోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసి వివరించనున్నారని న్యాయం చేసేంతవరకు యుసీఐఎల్ అధికారులు ఆగడాలను సాగించేది లేదన్నారు. సంఘటనా స్థలానికి ఆర్డిఓ చిన్నయ్య చేరుకుని సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించగా టిడిపి నాయకులు గాని గ్రామ ప్రజలు కానీ ఏం మాత్రం వెనక్కి తగ్గకుండా నిరసన వ్యక్తం చేయడంతో వెనుతిరిగి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కేకే కొట్టాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ నియమాకంలో మాజీ ఎమ్మెల్యే

**మైదుకూరు, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**



మైదుకూరు పట్టణ మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డు మూలె భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపి పార్టీ కార్యకర్తల కమిటీ సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ వైయస్సార్సీపి రాష్ట్ర కార్యకర్తల కమిటీ పిలుపుమేరకు మైదుకూరు నియోజకవర్గ గ్రామ పంచాయతి ,పట్టణ వార్డు లలో యూనిట్ ఆధారంగా కార్యకర్త కమిటీలు జరుగుతున్నాయి. ఈ కమిటీలలో 15 మంది సభ్యులలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళా యువత, తదితర జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేయబోతున్నామని ఇప్పటికే గ్రామ పట్టణాల వారీగా పూర్తి జరిగాయని మిగిలిన చోట్ల కూడా పూర్తిస్థాయిలో నిర్మించి పార్టీ బలోపేతం చేస్తున్నామని అంతేకాకుండా రాబోవు రోజుల్లో పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పార్టీ అండగా ఉండడమే కాకుండా అందరినీ బలోపేతం చేస్తామని పూర్తిస్థాయిలో పార్టీ అండగా ఉంటుందని సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశా లింగన్న, మూలె భరత్ కుమార్ రెడ్డి, మూలె రేణుక, మదీనా దస్తగిరి, కిరణ్మయి, శ్రీనివాసులు, షరీఫ్, దస్తగిరి, తదితరులు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతులు

**మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 8 ప్రభాతవార్త.**



నవోదయ విద్యాలయంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు పూర్వ విద్యార్థిని భాగ్యలక్ష్మి నగదు బహుమతులు అందజేశారు. కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న భాగ్యలక్ష్మి ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు 2000 రూపాయలు, రెండో ర్యాంకు సాధించిన విద్యార్థులకు 1000 రూపాయలు, మూడో ర్యాంకు సాధించిన విద్యార్థులకు 500 రూపాయలు చొప్పున ప్రిన్సిపాల్ గీత చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయంలో చదివిన పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి తోడ్పడడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి బహుమతుల వలన విద్యార్థుల్లో పోటీ తత్వం ఏర్పడి మరింత శ్రద్ధగా విద్యాభ్యాసం చేసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో 15వ బ్యాచ్ ధనంజయ, పూర్వ విద్యార్థి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## సంకటహర చతుర్థి పూజ

**రామసముద్రం డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని దిగువ పేట లో కొలువైన శ్రీ పార్వతి సమేత చంద్రశేఖర స్వామి ఆలయంలోసంకట హర చతుర్థి పూజ ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు బాలస్వామి, మల్లిఖార్జున స్వామి ఉదయం ఆలయ శుద్ధి చేసి స్వామి మహా గణపతి,శ్రీ పార్వతిసమేత చంద్రశేఖర స్వాముల వారికి పంచామృత రుద్రాభిషేకము నిర్వహించారు. అనంతరం స్వామివారికి పలు రకాల పుష్పాలతో స్వామివార్లని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని భక్తులకు దర్శనం కల్పించి భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సందర్శన

**కలికిరి, డిసెంబరు 8, ప్రభాతవార్త:**



కలికిరి గ్రామ పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం (బృందావనం)ను మదనపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు సోమవారం సందర్శించారు. మన ఇళ్ల నుంచి సేకరించిన చెత్త నుంచి తయారైన నాణ్యమైన సేంద్రియ వర్మీకంపోస్టు ఎరువును తక్కువ ధరకే మన కలికిరి గ్రామ పంచాయతీలో అందుబాటులో ఉన్నదని వీటి ద్వారా పంటలకు ఎక్కువ దిగుబడి వస్తుందని రైతులు, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో అశోక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాపానికి బహుమానం మరణమే..!

**కాశినాయన డిసెంబర్ 08 ప్రభాతవార్త:**



దైవమార్గాన్ని విడనా డిసైతాను సోదనలకు గురై పాపము చేస్తే అందుకు బహుమానం మరణమేనని కడప్ బిషప్ హౌస్ ఛాన్సలర్ లక్కినేని ఆరోగ్యరాజ్, పోరుమామిళ్ల డీన్ జాలా విజయ భాస్కర్,అమగంపల్లి విచారణ గురువులు సగిలి థామస్ పేర్కొన్నారు.కడపజిల్లాకాశినాయన మండలం అమగంపల్లి గ్రామంలో 7,8తేదీల్లో రెండు రోజుల పాటు అమలోద్భావిమాత గుడితిరుణాల అత్యంత వైభవంగాజరిగింది.ఈసం దర్భంగా దాదాపు 70 సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాలయ పండుగ జరిగింది. ఈసందర్భంగా దాదాపు 15 మందిగురువులు,10 సిస్టర్స్ ప్రత్యేక పూజలు చేశారు. అమగం పల్లి పురవీధుల్లో అమలోద్భవి మాతస్వరూపం కందుల రవికుమార్ ఆధ్వర్యంలో భజనతో ఊరేగింపు చేశారు. పాదర్ అరుణ్ కుమార్ చే స్వస్థతా ప్రార్థన కూటములు నిర్వహించారు.

## ఎమ్మెల్యే పాలనలోనే అభివృద్ధి

**తంబళ్లపల్లె డిసెంబర్ 8 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పాలనలోనే అభివృద్ధి చెందినట్లు మండల పార్టీ అధ్యక్షుడు రేపన చౌడేశ్వర తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో మెడికల్ కాలేజ్ల ప్రైవేటీకరణ పై నిరసనగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య కొండ అభివృద్ధి, పి ఆర్ గెస్ట్ హౌస్, సిహెచ్సి అభివృద్ధితో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. మెడికల్ కాలేజి ల ప్రైవేటీకరణ, కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధా నాలపై కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోటకొండ తాళ్ల చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డి, మైనార్టీ నాయకులు సాధిక్ భాష, మహబూబ్ బాషా, సాహెబ్ పీర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన టిడిపి నాయకులు

**రాయచోటి డిసెంబర్ 8 ప్రభాతవార్త**



రామాపురం మండలానికి నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధ్యతలు స్వీకరించిన శివ కుమార్ ను సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మండల టిడిపి అధ్యక్షుడు గాలివీడి సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలము చాలావరకు40వ జాతీయ రహదారి పైనే ఉందని అధిక శాతం ప్రమాదాలు జరుగుతుంటాయని ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మార్పురి చెన్న కృష్ణారెడ్డి ఆగ్రో వెంకట్రామిరెడ్డి దేవదర్శన్ రెడ్డి గాలివీడు లక్ష్మారెడ్డి నేరుసుపల్లి సహదేవ రెడ్డి టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరు

**పీలేరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోరుతూ తాడేపల్లిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు చూపించిన క్రూరమైన దాడులను వై.ఎస్.ఆర్.ఎస్.యూ రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర.చక్రధర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరడుగట్టిన నేరస్తుల్లా విద్యార్థులను లాఠీలతో కొట్టడం, ఈడ్చుకొని వాహనాల్లో నెట్టివేయడం ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే చర్యలు. ఈ నేపథ్యంలో వై.ఎస్.ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య నేతృత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ముట్టడి సందర్భంగా ఆయనను అరెస్టు చేయడం మరియు విద్యార్థులపై పోలీసులు చేసిన అతి దారుణాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు ప్రశ్నించడం నేరమా? ఫీజుల కోసం కూలీలు అయిన పరి స్థితులను ప్రశ్నించడం తప్పా? ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే పోలీసులు విద్యార్థులపై జులుం చేసినట్లు అనిపిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్ యువజన విభాగం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షు లు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మూరే భువనేశ్వర్ రెడ్డి, వై.ఎస్.ఆర్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్ కుమార్, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ఆపాలి

**పులివెందుల, డిసెంబర్ 8 ప్రభాత వార్త :**

ఆంధ్రప్రదేశ్ ప్రజల న్యాయమైన హక్కులను నిర్లక్ష్యంగా ఉల్లంఘిస్తూ, రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించే చర్యలకు కూటమి ప్రభుత్వం తెరతీసిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం అని ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రజా వైద్య వనరులను కార్పొరేట్‌లకు అప్పగించడం అనేది ప్రజా ఆరోగ్యాన్ని రాబందులకు అప్పగించిన్నట్లే అని ఈ అన్యాయ నిర్ణయానికి వ్యతిరేకంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో పులివెందుల మెడికల్ కాలేజీ ఎదుట రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్యాంప్రసాద్ రాష్ట్ర అధ్యక్షుడు బి. నారాయణలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్య ఇవి హక్కులు, వ్యాపారం కాదు. వీటిని ప్రైవేటీకరించే అధికారాన్ని రాజ్యాంగం ఎవ్వరికీ ఇవ్వలేదన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఒక ప్రత్యేక వర్గం అంబానీ. అదానీల ప్రయోజనాలకు వాడుకునే పాలనను ఇక సహించేది లేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తూ, ప్రజా హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా తుఫాను లాంటి పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు .ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు కేసీ సుబ్బరా యుడు జిల్లా నాయకులు సగిలి రాజేంద్ర, మల్లెల జగదీష్, జాల జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

**దువ్వూరు, డిసెంబర్ 08, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వినతి పత్రాలు, దరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని మండల తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుండి వివిధ రకాల సమస్యలపై వినతి పత్రాలు వస్తున్నాయని వాటిని సకాలంలో పరిష్కరించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఒలు సుబ్రహ్మణ్యం, శివ ప్రసాద్, ఏపీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి కమిటీల ఏర్పాటు

**బద్వేలు అర్బన్, డిసెంబర్ 8 , ప్రభాతవార్త**



వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డు స్థాయి కమిటీల ఏర్పాటు సమావేశాన్ని 18 వ వార్డులో పట్టణ అధ్యక్షులు సుందర రామిరెడ్డి నిర్వహించారు. రాష్ట్రంలో కమిటీ నిర్మాణ ప్రక్రియను తొలిసారిగా కడప పార్లమెంట్ పరిధిలోని బద్వేలు నియోజకవర్గంలో ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. ఈ నెల 15వ తేదీలోపు అన్ని కమిటీలను ప్రకటించాలని ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కమిటీల వివరాలు నేరుగా జగనన్న డాష్‌బోర్డ్‌కు లింక్ అవుతాయని, సంక్రాంతికల్లా పార్టీ గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, రాష్ట్ర బూత్ కన్వీనర్ల విభాగం ప్రధాన కార్యదర్శి ఈగ యద్దారెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, 14 వ వార్డు ఇంచార్జ్ సరిటాల మోలాలి, బద్వేల్ కృష్ణ, చిన్న బ్రహ్మయ్య బ్రదర్స్, మాచుపల్లి వెంకటసుబ్బమ్మ, గండికోట వరదమ్మ, సిద్ధవటం సావిత్రమ్మ, పందిళ్ళపల్లి శంకరమ్మ పలు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు అధ్యక్షులుగా మాచుపల్లి రజనీకాంత్ ,బీసీ విభాగ అధ్యక్షులుగా మాదుపూరు బ్రహ్మయ్య, యువజన విభాగం అధ్యక్షులుగా మాచుపల్లి సురేష్ ,మ హిళా విభాగం అధ్యక్షురాలిగా మంచుపల్లి వెంకటసుబ్బమ్మ ,రైతు విభాగం అధ్యక్షులుగా బాలయ్య విద్యార్థి విభాగం అధ్యక్షులుగా సాయి కుమార్ ,సోషల్ మీడియా అధ్యక్షులుగా చిన్న బ్రహ్మయ్య,ముస్లిం మైనారిటీ విభాగం అధ్యక్షులుగా షేక్ మోలాలిలను ఎన్నుకున్నట్లు తెలిపారు

## బద్వేల్ అర్బన్ ఎస్సై 2 గా జయ రాములు

**బద్వేలు అర్బన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

బద్వేల్ అర్బన్ ఎస్సై 2 గా జయ రాములు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో అన్నమయ్య జిల్లాలో ఎస్సైగా పనిచేస్తూ సాధారణ బదిలీపై బద్వేల్ అర్బన్ ఎస్సై 2 గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు

## మంత్రి చొరవతో దారి సమస్య పరిష్కారం

**చిన్నమండెం డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



మండలంలోని టీ చాకిబండ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా బోటి కొండ నుంచి చిన్నరాస కోన వరకు దారి లేక సన్నపాటి చిరుజల్లులకే బురదమయ్యే కాలినడక దారితో రైతులు పొలాలకు వెళ్ళాలన్న, పంటలను ఇంటికి తెచ్చుకోవాలన్న సరైన దారి లేక అవస్థలు పడేవారు. ఈ సమస్యను సోమవారం రైతులు పలువురు మండల అధ్యక్షుడు మూగిరెడ్డప్ప, ఉపాధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, గ్రామ అధ్యక్షులు జయశంకర్, మాజీ ఎంపీటీసీ నాగరాజా దృష్టికి తీసుకొని పోగా వారు సమస్యను పరిశీలించి మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన విచారించి దారిని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్కరిచాలని ఆదేశించడంతో వారు దారిని తయారు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వరయ్య, కుమార్, వేణుగోపాల్, షామీర్, ఆనందరెడ్డి, ఫయాజ్, మారుతి, యూసుఫ్, సయ్యద్ గౌస్ రైతులు పాల్గొన్నారు.

## 100 శాతం రాయితీ కల్పించాలి

**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త**



రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులు నూరు శాతం రాయితీ కల్పించాలని అన్నమయ్య జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు వెంకటరామరాజు పేర్కొన్నారు సోమవారం విజయవాడలోని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల బస్సుల్లో ప్రస్తుతం 50 శాతం ఉన్న రాయితీని 100 శాతానికి పెంచాలని ప్రభుత్వం దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి పెట్టి జీవనోపాధి కోసం ప్రభుత్వం ప్రభుత్వ చేయూత నివ్వాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్పందించి ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రంగడు విజయనగరం జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ చిత్తూరు జిల్లా దివ్యగుణ సంఘం అధ్యక్షుడు మధు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి కడప జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి గంగరాజు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించండి

**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 8 ప్రభాతవార్త**



సహకార సంఘం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని జిల్లా సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు సివి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక జేపీసీ పిలుపుమేరకు సోమవారం లక్కిరెడ్డిపల్లి డిసిసి బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ను అమలుపరిచి 2019 నుంచి 2024 వరకు పెండింగ్లో ఉన్న వేతనాలను సవరణ చేసి అప్పటివరకు మధ్యంతర మృతి ఇవ్వాలన్నారు. 2019 తర్వాత ఉద్యోగుల చర్ల వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని వారి డిమాండ్ చేశారు అంతేకాకుండా ప్రతి ఉద్యోగికి ఐదు లక్షలు తక్కువ రాకుండా ఆరోగ్య బీమా కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో డిజిఎం ప్రతాపరెడ్డి కేజీఎఫ్ రాజేంద్రనాథ్ రెడ్డి బ్రాంచ్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కూరగాయల దుకాణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రొద్దుటూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త**



కూరగాయల దుకాణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ చిత్తా రవిచంద్రా రెడ్డి వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణంలోని తాత్కాలిగా కూరగాయల మార్కెట్ మరియు అరబిసెంట్ మున్సిపల్ మైదానంలో ఆయన పరిశీలించి పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. అలాగే మార్కెట్‌లో నీరు నిలువ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి శుభ్రం చేయాలని సానిటరీ అధికారి సుబ్బరాయుడును ఆదేశించారు. మార్కెట్ బయట వాహనాలు అడ్డు పెట్టడం వల్ల అంతరాయం ఏర్పడుతుందని సమంత ఏసిపి నాగరాజుకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ అనిబిసెంట్ హై స్కూల్ మైదానం నందు మహిళా జిం సామాగ్రి విరిగిపోయాయని స్థానిక ప్రజలు అక్కడ పర్యటించి మరమ్మతులు చేయాలని మున్సిపల్ ఇంజనీర్ శ్రీనివాస్ కు ఆదేశించారు.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త**



మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఏడు రోజులపాటు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ సందర్భంగా చివరి రోజున రక్తదానం, రక్త నమూనా పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్టరామసుబ్బమ్మ తెలిపారు. సోమవారం జమ్మలమడుగు నియోజకవర్గంలోని గొరిగినూరు గ్రామము నందు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు రక్త నమూనా మరియు రక్తదానం యొక్క ఆవశ్యకతను తెలిపి అవగాహన కల్పించారు. రక్తదానం చేయడం వల్ల వచ్చే వదంతులను నమ్మకూడదని ప్రజల్లో చైతన్యం కల్పించారు. అనంతరం గ్రామస్తులకు రక్త నమూనా పరీక్షలు నిర్వహించి రక్తదానం చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి కో డైరెక్టర్ శైలు షా డిప్లమా కళాశాల ప్రిన్సిపల్ ప్రకాశరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ స్వరూప్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు సింధుజ శ్రీనివాసులు వివిధ విభాగ అధిపతులు అలీ జాబీర్ సుకుమార్ విజయమ్మ మరియు అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## మదనపల్లెలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

**మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



మంత్రికి విన్నవిస్తున్న దృశ్యం

జిల్లా కేంద్రం కానున్న మదనపల్లెలో మినీ స్టేడియం నిర్మించాలని సోమవారం మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డికి బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో క్రీడామైదానం లేకపోవడం దురదృష్టకరమని, ఎంతో పేరున్న మదనపల్లెలో క్రీడాకారులకు ప్రామాణికమైన, సువిశాలమైన, అన్ని వసతులు గల క్రీడామైదానం స్టేడియం లేకపోవడం వల్ల చాలామంది క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా స్థాయి పట్టణంలో వెంటనే స్టేడియం నిర్మించి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. యువత శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో శక్తివంతమైన సారం అన్నారు. స్టేడియంతో పాటు మిగిలిన క్రీడామైదానాల్లో కూడా వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. స్టేడియం నిర్మాణానికి మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## పరకామణి చోరీపై చేసిన వ్యాఖ్యలు జగన్ అజ్ఞానానికి నిదర్శనం

**ప్రొద్దుటూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త**



తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇటీవల జరిగిన పరకామని చోరీపై వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన అజ్ఞానానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో టిటిడి ఛైర్మన్లుగా నాస్తికులను, అన్యమతస్తులను నియమించారని, హిందూ మత వ్యతిరేక భావాలు కలిగిన వారు ఆలయ ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరించారని విమర్శించారు. అదే విధంగా మాజీ సిఎం జగన్ ఇటీవల మాట్లాడుతూ పరకామణీ చోరీ విషయాన్ని చిన్న చోరీ అనడం అవివేకమన్నారు. ఈ చోరీ విషయం బయటకు రాకుండా అతని ఆస్తి రాయించుకొని లోక్ అదాలత్ ద్వారా రాజీ యత్నానికి ప్రయత్నించడం దుర్మార్గమని ఆరోపించారు. పలు కేసులలో పూర్తి సాక్ష్యాధారాలతో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, జోగి రమేష్, కొండారెడ్డి లాంటి వారిని అమాయకులని మాట్లాడటం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు షామీర్ బాష, టప్పా మహబూబ్‌బాష పాల్గొన్నారు.

## శబరిమల యాత్రకు సహకరించిన...

**ఎర్రగుంట్ల, డిసెంబర్ 08,ప్రభాతవార్త:**

శబరిమల యాత్రకు అయ్యప్ప మాలధారణ భక్తులను తన సొంత ఖర్చులతో తీసుకువెళ్లిన గంగాధర అయ్యప్పను మాలధారణ భక్తులు సన్మానించారు. ఈ ఏడాది సుమారు 15 మంది భక్తులను తన సొంత ఖర్చులతో శ్రీ అయ్యప్ప స్వామి శబరిమల యాత్రకు తీసుకువెళ్లి క్షేమంగా ఇంటికి తీసుకొని వచ్చిన సందర్భంగా దాత గంగాధర్‌ను అయ్యప్ప మాలధారణ భక్తులు ఘనంగా సన్మానించి, అతనికి ఆశీస్సులు అందించారు.

## దివ్యాంగులకు అందిస్తున్న సేవలు భేష్

**మదనపల్లె డిఎస్‌పి మహేంద్ర**

**మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



ప్రశంసాపత్రం అందజేస్తున్న డిఎస్‌పి

అమ్మచెరువుమిట్ట సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో దివ్యాంగులకు, వృద్దులకు స్కూల్ యాజమాన్యం అందిస్తున్న సేవలు అభినందనీయమని డిఎస్‌పి మహేంద్ర తెలిపారు. వెలుగు ప్రత్యేక పాఠశాలలో జరుగుతున్న విభిన్న ప్రతిబావంతుల వారోత్సవాలకు డిఎస్‌పి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెలుగు సంస్థకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో మంది దివ్యాంగులు, వృద్దులకు ఆశ్రయం కల్పించి వారికి జీవితాల్లో వెలుగు నింపుతున్న స్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డిని అభినందించారు. వెలుగు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన, యోగా విన్యాసాలతో అందరిని అలరింపచేశాయి. అనంతరం వెలుగు మూగ బధిరీలకు హిరింగ్‌హెడ్స్, అంగవైఖ్యల్యంలో బాదపడుతున్న చిన్నారులకు వీల్‌ఛైర్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ స్వీటి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, ట్రెజరర్ రఘునాథ్‌రెడ్డి, కన్వీనర్ బాగ్యలక్ష్మి, సోషల్ వర్కర్ గీత పాల్గొన్నారు.

## బికెపల్లిలో మౌలిక సదుపాయాలు కల్పించండి

**కమీషనర్‌కు సిపిఐ నాయకులు వినతి**

**మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**



కమీషనర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

మున్సిపాలిటి పరిధిలో ఉన్న బికెపల్లి వైఎస్‌ఆర్ కాలనీలో రోడ్లు, మురుగునీటి కాలువలు, వీధిదీపాలు, తాగునీటి వసతి లేక పలువురు ఇబ్బందులు పడుతున్నారని సోమవారం మున్సిపల్ కమీషనర్ ప్రమీలకు సిపిఐ నాయకులు విన్నవించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రెడ్డిశేఖర్ మాట్లాడుతూ గత రెండేళ్ళుగా బికెపల్లి వైఎస్‌ఆర్ కాలనీలో మౌళిక సదుపాయాలు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన రోడ్లు సౌకర్యం కూడా లేకపోవడంతో రాత్రిపూట వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా వీధిదీపాలు, నీటి వసతి తక్షణం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మౌళాలిబాషా, లక్ష్మిదేవి, సరస్వతమ్మ, రెడ్డమ్మ, షబానా, భూదేవి పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలి

**రైల్వేకోడూరు డిసెంబర్ 8(ప్రభాతవార్త):**



రాజంపేటలో అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించాలని రైల్వే కోడూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాయని హరికృష్ణరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు సోమవారం తాసిల్దారు అమర్నాథ్ ఎంపీడీవో నాగిరెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ప్రభుత్వం మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించిందని అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించినట్లయితే రైల్వేకోడూరు ప్రాంత ప్రజలకు, అధికారులకు ఎంతో సానుకూలంగా ఉంటుందని ప్రస్తుతం జిల్లా కేంద్రం రాయచోటికి వెళ్లాలంటే రైల్వేకోడూరు నుంచి సరైన రవాణా సౌకర్యాలు లేవని సొంత వాహనాలలో వెళ్లాలంటే ఖర్చుతో కూడిన పని అని సర్పంచులు అన్నారు. రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించకపోతే కనీసం రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలోనైనా కలపాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు హరికృష్ణ రెడ్డి దార్ల చంద్రశేఖర్ ఆర్‌వి రమణ బుడిగి శివయ్య ధర్మరాజు సుబ్రహ్మణ్యం రాజు రామకృష్ణ గోపి ఆనాల కవితా చంగల్ రెడ్డి సంయుక్త మావిళ్ళ సుబ్బయ్య శివ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## C.L.I.Sc పరీక్షలు 2 కేంద్రాలలో మాత్రమే

**ఎడ్యుకేషన్, డిశంబరు 8: ప్రభాతవార్త :**

డిసెంబర్ - 2025 నెలలో జరగనున్న C.L.I.Sc పరీక్షలు గుంటూరు మరియు కడప కేంద్రాలలో మాత్రమే నిర్వహించబడతాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డా. కె.వి. శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు 15 నుండి 20 తేది వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల హాల్ టికెట్లు తమ కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.in లో 08వ తేది నుండి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఈ వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## సీఐలకు సన్మానం చేసిన క్షత్రియ సంఘం

**రైల్వేకోడూరు డిసెంబర్ 8 ప్రభాతావార్త**



నియోజకవర్గంలోని సీఐలు శ్రీనివాసులు చంద్రశేఖర్లను సోమవారం రైల్వే కోడూరు క్షత్రియ సంఘం నాయకులు రవికుమార్ రాజు జయ ప్రకాష్ నారాయణ వర్మలు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలుసుకున్నట్లు అదేవిధంగా డ్రగ్స్ అసాంఘిక కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో రూపుమాపాలని యువతకు స్ఫూర్తిదాయకంగా వారిని మంచి మార్గంలో నడిపించాలని వారు సీఐలకు విన్నవించారు.

## శిక్షణ ఇవ్వని కాలేజీలను బ్లాక్ లిస్టులో పెట్టాలి

**ఎడ్యుకేషన్ డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా ఫీజురియంబర్స్‌మెంట్ పొందుతున్న ప్రయివేట్ ఐటీఐ కాలేజిల అక్రమాలపై విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి వాటిని బ్లాక్‌లిస్టులో పెట్టాలని ప ఎస్ యు జిల్లా కార్యదర్శి దారా గోపి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 23 ప్రయివేట్ ITI కాలేజిలు వున్నాయి. ప్రభుత్వ ప్రమాణాలు పాటించకుండా బోగస్ అడ్మిషన్స్ తెచ్చుకొని ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ పొందుతున్నారన్నారు. కనీస వసతులు లేకుండా ప్రైవేటు యాజామాన్యాలు మాస్ కాపీయింగ్ పాల్పడుతు రెగ్యులర్గా కళాశాలలకు వెళుతున్న పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అక్రమాలపై SC ST BC మైనార్టీ సంక్షేమ శాఖల, విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి ప్రభుత్వ సొమ్మును తప్పుడు పద్ధతుల్లో పొందుతున్న ప్రయివేట్ కాలేజీలను బ్లాక్ లిస్టులో పెట్టి, వాటి గుర్తింపు రద్దు చేయలని కోరారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా పఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో నరసింహ హరి రత్నపాల్ పాల్గొన్నారు.

## అవినీతిపై విచారణ చేపట్టాలి

**పీలేరు డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతుల కోసం సరఫరా చేసిన ఉచిత వేరుశనగ పంపిణిలో చోటు చేసుకున్న అవినీతిపై విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు నాయకులు తహాశీల్దారు శివకుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం పీలేరు మండల రెవిన్యూ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తుమ్మల ధరణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ రైతులకు ఇటీవల ప్రభుత్వం తరపున చేపట్టిన ఉచిత వేరుశనగ పంపిణీ ఎస్సీ, ఎస్టీ రైతులకు అందలేదని ఆరోపించారు. గ్రామాల్లో నామమాత్రపు పంపిణి నిర్వహించిన అధికారులు తమ చేతి వాటం ప్రదర్శించి, అర్హులైన ఎస్సీ, వేరుశనగ సాగు చేసే ఎస్టీ రైతులను విస్మరించారన్నారు. రైతు సేవకేంద్రాలలో విచారణ చేపట్టి అవినీతికి పాల్పడిన వారి వివరాలు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాఖాపరమైన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.డి.యస్. అధ్యక్షురాలు కె.రాజమ్మ, సభ్యులు కె.గట్టప్ప, పీలేరు మాలమహానాడు మండల యువత అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 11న తంబళ్లపల్లె ఎంపీపీ ఎన్నిక

**తంబళ్లపల్లె డిసెంబర్ 8 ప్రభాతవార్త ః**

మండల పరిషత్ అధ్యక్షురాలి ఎన్నిక ఈనెల 11వ తేదీన జరగనున్నట్లు ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ విలేకరులకు తెలిపారు. తంబళ్లపల్లె మాజీ ఎంపీపీ అనసూయమ్మ ఈఏడాది అక్టోబర్ 13న తన వ్యక్తిగత కారణాలవల్ల తన ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు. ఎంపీపీ అనసూయమ్మపై పదిమంది ఎంపీటీసీలు అవిశ్వాసం ప్రకటించడంతో అక్టోబర్ 27వ తేదీన ఎంపీడీవో పట్నాయక్ మెజారిటీ ఎంపీటీసీల ఆమోదంతో జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు ఆదేశాల మేరకు కోసువారిపల్లి ఎంపీటీసీ మండల ఉపాధ్యక్షురాలు చిటికి శ్యామలమ్మను ఇంచార్జ్ మండల పరిషత్ అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ పలు మండల పరిషత్ అధ్యక్షుల ఎన్నికలు ఈనెల 11వ తేదీ 11 గంటలకు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా విజయపురం, నింద్ర తిరుపతి జిల్లా ఏర్పేడు, వరదయ్యపాలెం, సత్యవేడు తోబాటు తంబళ్లపల్లె ఎంపీపీ ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేదీ 11 గంటలకు మండలంలోని 11 మంది మెజారిటీ ఎంపీటీసీలు ఆమోదంతో ఎంపీపీ ఎన్నిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ విలేకరులకు తెలిపారు. ఈ ఎన్నిక నిర్వహణ తంబళ్లపల్లె స్పెషలాఫీసర్ డిఎల్డిఓ అమరనాథరెడ్డి సారథ్యంలో జరుగుతుందని ఈ సందర్భంగా 11 మంది ఎంపీటీసీ సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుందని అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంపీడీవో కార్యాలయం వద్ద పఠిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

## వాజ్‌పాయ్ విగ్రహ ప్రతిష్టకు తరలిరండి.

**తంబళ్లపల్లె డిసెంబర్ 8 ప్రభాతవార్త ః**



భారతదేశానికి పాలనా సంస్కరణల ఆద్యుడు దివంగత మాజీ ప్రధాని వాజ్‌పాయ్ విగ్రహ ప్రతిష్ట ఈనెల 14వ తేదీన మదనపల్లెలో జరిగే కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బిజెపికి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి బలోపేతానికి దివంగత మాజీ ప్రధాని వాజ్ పాయ్ చేసిన కృషి వర్ణనాతీతమని, అలాంటి నాయకుడి విగ్రహ ప్రతిష్ట మదనపల్లిలో ఏర్పాటు చేసుకోవడం మన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పి వెంకటరమణ, బిజెపి సీనియర్ నాయకుడు గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రామస్వామి రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శంకర్ రెడ్డి, యుగంధర్, రాఘవరెడ్డి, వెంకటరమణారెడ్డి, కొటాల మల్లికార్జున, హరినాథ్ రెడ్డి, మోహన్ మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

**గాలివీడు, డిసెంబర్ 8(ప్రభాతవార్త):**



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కడప అసిస్టెంట్ సూపరిండెంట్ విజయభాస్కర్ సూచించారు. సోమవారం గాలివీడు తపాలా కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలకు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ తపాలా జీవన బీమా, పథకాలు, మహా బీమా సంకల్ప కార్యక్రమం వంటి పథకాల ప్రయోజనాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పోస్టల్ బీమా పథకాలు అత్యంత ఉపయోగకరమైనవని, వీటి గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంచాలని పోస్టల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మునాఫ్, రాయచోటి సబ్ డివిజన్ అధికారి హరినాధ, స్థానిక సిబ్బంది రమణ, సాయి, పవన్‌రాజు, నవ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**గాలివీడు, డిసెంబర్ 8(ప్రభాతవార్త):**



సహకార శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సొసైటీ కార్యాలయం ఎదుట సహకార ఉద్యోగుల సమస్యల పరిశీలించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీపీఏసీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డిబాబు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ఆంజనేయులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు ఈ నెల 6వ తేదీ నుండి ఆందోళన కార్యక్రమాలు చెప్పటం ఉన్నట్లు తెలిపారు. జీఓ నెంబర్ 36ను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కె.ఆంజనేయులురెడ్డి, బి.ప్రతాప్‌రెడ్డి, క్లర్క్ జి.శ్రీనివాసులు, వి.రెడ్డప్పరెడ్డి, ఆర్.సాయిప్రతాప్, ప్యాక్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీల కోసం అంది వచ్చిన బ్రహ్మాస్త్రంశక్తి యాప్




**బద్వేలు, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్3 ప్రోగ్రామ్ ఆఫీసర్ మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపు సోమవారం నాల్గవ రోజుకు చేరుకుంది. పట్టణంలోని తెలుగుగంగ కాలనిలో శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో శక్తి యాప్ టీం సభ్యులు కవిత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు, యువతలు మరియు విద్యార్థునులపై అఘాత్యాలు పెరిగిపోతున్నాయనీ, ఒంటరి స్త్రీలు, యువతులు ఆపదలలో చిక్కుకున్నపుడు ఈ శక్తి యాప్ సహాయంతో బయటపడే అవకాశం వున్నదన్నారు. అందుకే శక్తి యాప్ ఆపదలలో ఉన్న స్త్రీలకు బ్రహ్మాస్త్రం లాంటిది అని అన్నారు. పోలీస్ కాన్స్టేబుల్ పి.తేజస్వి శక్తి యాప్ గురించి విద్యార్థిని, విద్యార్థులకు క్షణ్ణంగా వివరించి యాప్ ను డౌన్లోడ్ చేయించి ప్రయోగింపజేశారు. ఈ యాప్ అమ్మాయిలకే కాకుండా ప్రమాదాలు జరిగినా సమయంలో అబ్బాయిలకు కూడా చాలా ఉపయోగపడుతుందని వివరించారు. ఇందులో పాల్గొన్న మీనా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతల నుండి ఆటోలలో వచ్చి చదువుకొనే విద్యార్థునులకు ఈ యాప్ చాలా ఉపయోగకారిగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కార్యదర్శిగా చక్రపాణి ఉమా



**బద్వేల్ అర్బన్ డిసెంబర్ 08 ప్రభాతవార్త :**

వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా 34,వ వార్డు కౌన్సిలర్ చక్రపాణి ఉమాను నియమిస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు వారి కుటుంబ 34, వార్డ్ ఇంచార్జ్ పూనిపర్తి అనిల్ కుమార్ రాజు తెలిపారు, సోమవారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల పెద్ద పోలిరెడ్డి, నియోజకవర్గ మాజీ యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి సుధాకర్ రెడ్డి, సాయిరాం దొడ్ల డైరీ అండ్ టీ స్టాల్ యజమాని పాపిశెట్టి వీరాంజనేయులు (అంజి) తోపాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి చక్రపాణి ఉమాకు శాలువా పూలమాలతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళ కార్యదర్శిగా నియమితులైన చక్రపాణి ఉమా మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పలువురు నాయకులు తమకు రాష్ట్రస్థాయిలో పదవి రావడానికి కృషి చేయడం అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగిందన్నారు.

## ఊటుకూరు చెరువును పుల్లంగేరు నీటితో నింపాలి

**రాజంపేట ఏఎంసి చైర్మన్ సబ్‌కలెక్టర్‌కి వినతి**



సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

**రాజంపేట డిసెంబర్ 8 ప్రభాతవార్త**

పుల్లంగేరు ద్వారా అన్ని చెరువులు నిండి రాజంపేట చక్రాల మడుగు ద్వారా చెయ్యేరు నదికి వృధాగా పోతున్న నీటిని వత్తలూరు చెరువు మీదుగా ఊటుకూరు చెరువును నింపాలని రాజంపేట సబ్ కలెక్టర్కి రాజంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, పార్టీ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడికొండ రవికుమార్, మాజీ మండల అధ్యక్షుడు బాపనయ్య నాయుడు, సొసైటీ చైర్మన్ ముల్లగూరు మణి, డైరెక్టర్ సింగన పరశురాం, ఊటుకూరు చెరువు వైస్ చైర్మన్ మలిశెట్టి సుబ్బరాయుడు, దగ్గుపాటి వెంకటేశ్వర్లు, గునకల చిన్న, దగ్గుపాటి రవి, మందా శ్రీను, సతీష్ రాజు, రాంనగర్ నరసింహ, పత్తిపాటి చంగయ్య, సుధాకర్, కళాధర్, పత్తిపాటి రవి, మేకా నరసింహులు, కామినేని సతీష్, కామినేని కెసి సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ నాగార్జున, రామ్మోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలనీ వినతి



**బద్వేలు అర్బన్, డిసెంబర్ 8, (ప్రభాతవార్త) :**

పోరుమామిళ్ల మండల పరిధిలో గ్రామాలలో నీట మునిగిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం పలువురు ప్రజాసంఘాల నాయకులు ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈ సంరద్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూ టేకూరు పేట, తోకలపల్లె గ్రామస్థులు ఎరసాల, తిమ్మారెడ్డిపల్లె దాసరి పల్లె కల్వకుంట్ల, తదితర గ్రామాల రైతులు 1200 ఎకరాల పంటలు సాగుచేశారని ప్రతి ఏటా బ్రహ్మంసాగర్ నీళ్ల బద్వేలు చెరువుకు నింపే క్రమంలో పోరుమామిళ్ల పెద్ద చెరువు కింద 19 గ్రామాలు 12వేల ఎకరాలు ఉన్న చిన్నకారు రైతుల భూములు నీళ్లలో మునిగిపోయాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల సీపీఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి నాయకులు

**కడప కార్పొరేషన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

మాజీ ప్రధాని వాజపేయి విగ్రహ ఏర్పాట్లను బిజెపి నాయకులు వంగళ శశిభూషనరెడ్డి, నాగోతు రమేష్ నాయుడు, కందుల మురళి మోహన్ రెడ్డి, బీరం సుబ్బారెడ్డి, బాలకృష్ణ యాదవ్, మోహనరెడ్డి, ఆకలమర్రి ఓబులేసు పరిశీలించారు.



# సహకార ఉద్యోగుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**రాయచోటి, డిసెంబర్ 08 ప్రభాతవార్త**

సకారశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం పట్ట ణంలోని కడప జిల్లా సహ కార కేంద్ర బ్యాంక్ ఎదుట ఉద్యోగులు ధర్నా కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ పీఏసీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ఆంజనేయులు మా ట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు ఈనెల 6వ తేదీ నుండి ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడం దారుణం అన్నారు. జీవో నెంబర్ 36 ను వెంటన్ అమలుచేసి ఉద్యోగులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి డిఎల్ఎఫ్ ఏర్పాటు చేసి జీతభత్యాలు చెల్లించాలని కోరారు. 2019, 24 వేతన సవరణలు పెండింగ్లో ఉన్న కారణంగా వాటిని సవరించి మధ్యంతర భృతిని ఇవ్వాలన్నారు. గ్రాడ్యుటీ చట్టాన్ని ఏమైనా చేసి చట్టప్రకారం చెల్లింపులు చేయాలన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని,



5 ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమారం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్యాక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డి బాబు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ఆంజనేయులు, రాష్ట్ర కమిటీ సభ్యులు సాబ్ జాన్, అన్నమయ్య జిల్లా కన్వీనర్ జాఫర్ వలి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన

**పెండ్లిమర్రి, డిసెంబరు 8, ప్రభాతవార్త:**

జెండర్పై సోమవారం వెలుగు వీఓఏలకు స్థానిక వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి ఎస్సై హాజరై మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే ఐసీడీఎస్ సూపర్వైజర్లు శంషుద్దీన్, భాగ్యలక్ష్మి హాజరై మహిళా రక్షణపై చట్టాల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బాలస్వామి, సీసీలు లక్ష్మీదేవి, గంగిరెడ్డి, నాగభూషణం, రామనాగయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వర్ణలత, కోశాధికారి లక్ష్మీకేశవ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ అనంతరం జెండర్పై ప్రతిజ్ఞ మరియు ర్యాలీ చేయడం జరిగింది.



## సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం

**లకిరెడ్డిపల్లి ; డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మండలంలోని మద్దిలేవుల గ్రామంలోని వంకగడ్డ హరిజనవాడ పూర్తిగా సమస్యల్లో ఉన్నదని ఈ గ్రామ సమస్యల మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒంకగడ్డ హరిజనవాడకు వెళ్లి సమస్యలపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో సరైన త్రాగినీటి సమస్య లేదని ఉన్న బోరులో నీరు లో ఫ్లోరైడ్ 70 శాతం ఉందని అయినా కూడా ఈ నీరే తాగడం వల్ల చాలామంది రోగాల పాలై ప్రాణాలు కోల్పోతున్నారని గ్రామస్తులు మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా గ్రాములోకి సరైన రోడ్డు లేదని కంకర్రాలతో కూడిన దారి పక్కా గృహాలు ఒకటేమిటి సమస్యల్లో ఉన్న ఈ గ్రామాన్ని అంతో ఇంత అభివృద్ధి చేయాలని గ్రామస్తులు మదన్మోహన్ ను కోరారు.గ్రామానికి మెయిన్ రోడ్డు నుండి సిమెంట్ రోడ్డు పక్కాగ్రహాలు సమస్యలు మంత్రి దృష్టి తీసుకెళ్లి పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి





**కడప కార్పొరేషన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో ఆసక్తి ఎంతగానో అవసరమని కడప నారాయణ విద్యాసంస్థల పాఠశాలల ఏజీఎం తోపాటు నిర్వాహకులు పేర్కొన్నారు. నారాయణ విద్యాసంస్థలకు సంబంధించిన స్పోర్ట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కడప నగర శివారులోని స్విస్ట్ ఇంజనీరింగ్ కళాశాలలో నారాయణ పాఠశాలలకు సంబంధించిన నారాయణ ప్రీమియర్ లీగ్ కడప జోన్ సంబంధించిన క్రీడల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా వేడుకలకు జిల్లా వ్యాప్తంగా అన్ని నారాయణ విద్యాసంస్థలకు చెందిన హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో ప్రతి ఒక్కరూ విద్య తో పాటు క్రీడలలో కూడా ఆస్తి చూపాలని వారు తెలిపారు.

# న్యూమోనియా వ్యాధి నిర్వహణపై తల్లులకు అవగాహన

**కేవీపల్లె డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

న్యూమోనియా వ్యాధి (ఊపిరితితులలో నెమ్ము)నిర్వహణపై తల్లులకు అవగాహన అవసరం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశాల మేరకు మండలములోని మూరే వాండ్ల పల్లె అంగన్వాడీ కేంద్రం లో సాన్స్ కార్యక్రమం లో భాగంగా తల్లులకు న్యూమోనియా వ్యాధి పై అవగాహన కల్పించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో జరుగుచున్న మరణాలకు ప్రధాన కారణం న్యూమోనియా అనీ ఈ వ్యాధి గురించి సమాజం లోని తల్లులందరికి అవగాహన కల్పించడానికి ప్రభుత్వం నవంబర్ 17 నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు సాన్స్ (న్యూమోనియాను విజయవంతంగా తటస్థీకర్నిచడానికి సామాజిక అవగాహన మరియు చర్య)అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నది. ఈ సాన్స్ కార్యక్రమం 2019సంవత్సరము నుండి నిర్వహించడం జరుగుచున్నది. న్యూమోనియా అనగా ఊపిరితిత్తులలో వచ్చే ఇన్ఫెక్షన్ దీనివల్ల గాలి చుట్లు వాపు కలిగి అందులో ద్రవం చేరడం జరుగుతుంది. ఇది ఒకటి లేక రెండు ఊపిరితిత్తులలో జరగవచ్చు. చిన్న పిల్లలలో న్యూమోనియా ప్రమాదకరం ప్రాణాపాయం కలిగించవచ్చు. కానీ సమాయానికి సరైన చికిత్స చేస్తే ప్రాణాన్ని కాపాడుకోవచ్చు. న్యూమోనియా లక్షణాలు జ్వరం, అతివేగంగా శ్వాస తీసుకోవడం, లేదా ఊపిరి ఆడటం లో ఇబ్బంది, ఆకలి లేక పోవడం, ఫీట్స్ కనిపించడం, వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తీసుకుని రావాలి. న్యూమోనియా ఉన్న పిల్లలకు ముందస్తు మొతాదు వ్యాక్సిన్ (ఆరు, పదనాలుగు వారాలలో మరియు బూస్టర్ డోస్ 9వ నెలలో) ఇస్తారు. అమాక్సిలిన్ తో చికిత్స మరియు ఆక్సిజన్ అందిస్తారు. న్యూమోనియా మూడు రకాలుగా విభజించవచ్చు. న్యూమోనియా లేదు, న్యూమోనియా, తీవ్రమైన



చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

న్యూమోనియా. పిల్లలలో న్యూమోనియా రావడానికి ప్రమాద కారకాలు తల్లి పాలు సరిగ్గా పట్టించక పోవడం, చేతుల శుభ్రత పాటించక పోవడం, తక్కువ బరువు తో జన్మించడం, వాయు కాలుష్యం, పోషకాహార లోపం, ఎక్కువ చలి గాలికి తిరగడం. న్యూమోనియా ను నివారించవచ్చు, అవగాహన ప్రాణాలను కాపాడుతుంది. ఎలాగంటే బిడ్డ పుట్టినప్పటి నుండి తొలి ఆరు నెలలు తల్లి పాలు పట్టించడం, ఆరు నెలల అనంతరం అనుబంధ పోష్టికాహారం ఇవ్వడం, షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించడం, ఇంటి లోపల కాలుష్యం తగ్గించుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్క్రీమ్ వంటివి ఇవ్వరాదు. చల్లగాలికి పిల్లలను ఆరు బయట తిప్పరాదు. సకాలంలో వైద్య సహాయం అందించాలి. కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్రఫీ, ఎమ్ఎల్హెచ్పీ పుష్పావతి, ఏఎన్ఎమ్ అనసూయ, అంగన్వాడీ టీచర్స్ కిరణ్మయి ఆశాకార్యకర్తలు శ్యామల, సుబ్బలక్ష్మి, రమాదేవి, అంగన్వాడీ ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలకు సిద్ధం..

**సుండుపల్లె, డిసెంబర్ 08,ప్రభాతవార్త :**



మండల స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలను మండల విద్యాశాఖధికారి వెంకటేష్ నాయక్ మరియు రాయవరం హై స్కూల్ హెచ్ఎం అమృనాయక్, మడితాడు ఉర్దూ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆరిఫుల్లా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పోటీలను రెండు టీములుగా చేసి ఒకటి స్కూల్ అసిస్టెంట్స్ టీమ్, రెండోది ఎస్జీటిటీమ్. నిర్ణీత ఓవర్ లో తొలత బ్యాటింగ్ చేసిన స్కూల్ అసిస్టెంట్స్ టీం 87 పరుగులు చేయగా రెండో ఇన్నింగ్స్లో ఎస్జీటిటీం నిర్ణీత ఓవర్లో 66 పరుగులు చేయగలిగింది. స్కూల్ అసిస్టెంట్ టీమ్ ఘనవిజయము సాధించడం జరిగింది. రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ ప్రధానోపాధ్యాయులు నాగరాజ నాయక్ గెలుపొందిన టీమ్ ను ప్రోత్సహిస్తూ 2116/ లు క్యాష్ అవార్డు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా డివిజన్ స్థాయి లో విజయం సాధిస్తే 5116/ అలాగే జిల్లా స్థాయిలో విజయం సాధిస్తే 10116/ క్యాష్ అవార్డు ఇస్తానని ప్రకటించడం జరిగింది.పోటిల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు డ్రస్ కోడ్ టీషర్ట్స్ లను మడితాడు ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అరిఫుల్లా అందజేయడం తో పాటు ఉపాధ్యాయులందరికి మధ్యాహ్నము భోజనం ఏర్పాటు చేసారు.

## పిజిఆర్ఎస్లో సబ్కలెక్టర్కు ఫిర్యాదులు



సబ్కలెక్టర్కు విన్నవిస్తున్న దృశ్యం

**మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**

మదనపల్లె సబ్కలెక్టరేట్లో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్లో డివిజన్ పరిధిలోని పలువురు ప్రజాసమస్యలపై సబ్కలెక్టర్ చల్లా కళ్యాణికి అధికసంఖ్యలో విన్నవించుకోవడం జరిగింది. పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు, కమ్మపల్లెగ్రామం, నెమిలినగర్ నందు పైనున్న హంద్రీ-నీవా కాలువ మీద రాకపోకలకు గట్టు ఉండేదన్నారు. ఇటీవల హంద్రీ-నీవా కాలువలో క్రిష్ణాజలాలు వస్తుండడం వల్ల హంద్రీ-నీవా అధికారులు గట్టును తొలగించారన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఉన్న సుభాస్రోడ్డు, దిగువకమ్మపల్లె, శేషప్పతోట, బసినికొండ, ఒడ్డిపల్లి, నెమిలినగర్లో ఉండే ప్రజలకు హంద్రీ-నీవా గట్టుపైన బ్రిడ్జి లేకపవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఉన్నతాధికారులు స్పందించి కాలువపై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. అదే విధంగా కలికిరిలోని స్టేట్ బ్యాంకు వీధిలో కాపురం ఉన్న సర్వేనెంబర్ 598 భూమికి హద్దుకు కేటాయించాలని కోరారు. గతంలో ఈ భూమికి సంబంధించి ఐదు ఎకరాలు ప్రభుత్వ కళాశాలకు స్వాధీనం చేసుకోవడంతో బినామీ పేర్లకు పరిహారం అందిందన్నారు. కురబలకోట మండలం మట్లివారిపల్లెలో మార్గంలో ఆర్టీసి బస్సు సర్వీసును పునరుద్దరించాలని కోరారు. విద్యుత్ స్థంభాల మరమ్మత్తులు, సంక్షేమ పథకాలు, భూ సమస్యలపై ప్రజలు ఎక్కువుగా విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సబ్కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించాలన్నారు.

## కోటి సంతకాల సేకరణలో మండల నాయకులు

**ముద్దనూరు, డిసెంబర్ 08 ప్రభాతవార్త:**



ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్న కూటమి ప్రభుత్వం మొండి వైఖరితో ప్రైవేట్ పరం చేస్తుందని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నాడు మండల పరిధిలోని తిమ్మాపురం, కొర్రపాడు, బందలకుంట గ్రామాలలో మండల వైసీపీ నాయకులు వైసీపీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, వైసిపి స్టేట్ ఐటి వింగ్ సెక్రెటరీ ఆకుల రవికుమార్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాలమర్రి జి.పి బిల్డింగ్ నిర్మాణానికి గ్రహణం

**తంబళ్లపల్లె డిసెంబర్ 8 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె మండలం పంచాలమర్రి పంచాయతీకి గ్రామ పంచాయతీ భవనం మంజూరు అయింది. ఈ భవన నిర్మాణానికి ఇరువర్గాల మధ్య భూ వివాదం చెలరేగి రచ్చకెక్కింది. భవన నిర్మాణానికి పంచాలమర్రిలో 0.05 సెంట్లు భూమి రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు ధ్రువీకరించారు. పంచాయతీ భవనం నిర్మాణానికి అధికార పార్టీ నాయకులు భూమిని చదును చేయగా ఓ వ్యక్తి ఆ భూమి తాను కొన్నానని ఆ స్థలం నాకు చెందిందని లాయర్ నోటీస్ తో పాటు ఆ స్థలంలో తాత్కాలిక రేకుల షెడ్డు ఏర్పాటు చేయడంతో వివాదం చెలరేగింది. ఈ విషయమై గ్రామ సర్పంచ్ నాగేంద్రబాబు స్థానిక కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి తోపాటు మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేయగా మండల పరిషత్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు అధికారులు విలేకరులకు తెలిపారు.

# ఊపొందుకున్న ఉద్యమం

**మండల తాసిల్దార్కు వినతులు**

**పాఠశాలలు, దుకాణాలు మూసివేతకు పిలుపునిచ్చిన జేఏసీ**

**ఉద్యమాలకు ఊపిరి పోస్తున్న జేఏసీ**



**సిద్ధవటం డిసెంబర్ 8 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలం 1807 నుండి 1812, వరకు జిల్లా కేంద్రంగా ఉండేదని పెన్నా నది ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్నప్పుడల్లా బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోతూ ఉండడంతో జిల్లా కేంద్రాన్ని కడపకు మార్చారని సిద్ధవటం ఒక చరిత్ర కలిగినటువంటి సిద్ధవటం మండలంలో బడుగు బలహీన వర్గాలు, సన్న, చిన్న కారు రైతులు, చేనేత కార్మికులు ఉన్నటువంటి జిల్లాలోని అతి పేదరికమైన మండలం మరియు వెనుకబడిన మండలం సిద్ధవటం అని గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అన్నమయ్య జిల్లా రాయచోటిలో విలినంపై జేఏసీ సభ్యులు మండిపడ్డారు. మండల కేంద్రమైన సిద్ధవటంలోని మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాసిల్దార్ ఆకుల తిరుమల బాబుకు సిద్ధవటం మండలాన్ని కడప జిల్లాలో విలీనం చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల జేఏసీ సభ్యులు మాట్లాడుతూ సిద్ధవటం మండలం ఒక చరిత్ర కలిగిన మండలమని అలాంటి సిద్ధవటాన్ని 85 కిలో, మీ, అన్నమయ్య జిల్లా, రాయచోటిలో త్రాగునీరు ప్రజలకు అందని గడ్డలో విలీనం చేసి మండల ప్రజలకు అన్యాయం చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజల అభ్యంతరాలు పరిశీలించి న్యాయం చేయాలని మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజ గోపాలయ్య, రిటైర్డ్ డిసిసి బ్యాంకు మేనేజర్, గోపిశెట్టి నాగరాజు, రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి నారాయణ, గ్రామ సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య, బీసీ సంఘం నేత, గోనెపల్లి సిద్దయ్య,, మల్లు వెంకట సుబ్బారెడ్డి, దేరంగుల, శ్రీకాంత్, వినోద్, ప్రైవేటు విద్యా సంస్థల అధినేతలు, బాలు గారి వెంకటసుబ్బయ్య పోలు వెంకటసుబ్బయ్య పోలిశెట్టి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ వెంకట సుబ్బారెడ్డి గంధం ప్రసాద్ అక్కి శెట్టి మనీ భవనాసి పవన్ జేఏసీ మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చప్పిడి సోదరులను కలిసిన మాజీ సర్పంచ్



**సుండుపల్లె, డిసెంబర్ 08,ప్రభాతవార్త :**

టిడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి చప్పిడి. మహేష్ నాయుడు మరియు మండల టిడిపి అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు ఇరువురును కందుల వాండ్ల పల్లె కంచన. రెడ్డన్న మరియు చెరుకు వాండ్లపల్లి మాజీ సర్పంచ్ రాజా గోపాల్ మరియు మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాను కప్పి పూల మాలలు వేసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**గాలివీడు, డిసెంబర్ 8(ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు పి.నాగరాజు, వి.శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించి, ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవితా కేంద్రానికి ప్రతిరోజూ పిల్లలను పంపాలని, ప్రతి మంగళవారం భవితకేంద్రంలో నిర్వహించే ఫిజియోథెరఫీ క్యాంపులకు తప్పనిసరిగా హాజరుచేయాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ట్రాన్స్పోర్ట్, ఎస్కార్ట్, హోం-బేస్డ్, గర్ల్స్ స్టైఫండ్ వంటి పథకాలు దివ్యాంగుల పాలిట వరంలా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల మెయిన్ ప్రధానోపాధ్యాయులు టి.వెంకటరమణారెడ్డి, దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు, ఐఈఆర్పీలు వి.కలందర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో మదనపల్లె విద్యార్థుల ప్రతిభ



పతకాలతో విద్యార్థులు

**మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :**

తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్షిప్లో మదనపల్లె, పీలేరు బ్రాంచ్లకు చెందిన యోధా మార్షల్ ఆర్ట్స్ అకాడమి విద్యార్థులు విశేష ప్రతిభ కనపరచి బంగారు పతకాలు పొందారు. మదనపల్లె జిల్లా విద్యార్థులు తొలిసారిగా రాష్ట్రస్థాయి టోర్నమెంటు పోటీల్లో పాల్గొని గుర్తింపు పొందారు. 21 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని అత్యదిక పాయింట్లు సాదించి గ్రాండ్ ఛాంపియన్ షిప్ టైటిల్ను కైవసం చేసుకొన్నారు. మదనపల్లె బ్రాంచ్కు చెందిన వేదస్కూల్ బి.దేవాన్స్ రెడ్డి, విజయభారతి స్కూల్కు చెందిన ఆకుల గగన్ విద్యార్థులు ప్రతిభ కనపరచి బంగారు పతకాలు పొందారు. వశిష్టస్కూల్కు చెందిన దిశాంత్ వెండి పతకం పొందారు. కుమేటి ఫైట్ విభాగంలో దిశాంత్, గగన్లు మొదటిస్థానం వచ్చారు. పీలేరు బ్రాంచ్కు చెందిన వారు పదిమంది బంగారు పతకాలు, ఏడుగురు వెండి పతకాలు సాధించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల స్కూల్ యాజమాన్యాలు అభినందించారు.

## ఎపి ఇరిగేషన్ అసోసియేషన్ ప్రెసిడెంట్గా నాగేంద్రనాయక్

**సుండుపల్లె, డిసెంబర్ 08,ప్రభాతవార్త :**



వెంకటాచలం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో సుండుపల్లె మండలం పించ ప్రాజెక్టు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర నాయక్ను ప్రెసిడెంట్గా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీర్స్ సమస్యలు ఏమైనా కూడా మా అసోసియేషన్ బాడీ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాం. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల నుండి అనేకమంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ అందరు కూడా పాల్గొన్నారు.

## తప్పు తడకలు లేకుండా చూడాలి : ఆర్డిఓ

**పులివెందుల డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

బిఎల్వోలు ఓటర్ల మ్యాపింగ్ చేయడంలో తప్పుడు తడకలు లేకుండా చూసుకోవాలి అని బిఎల్వోలు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డిఓ చిన్నయ్య హెచ్చరించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 129 పులివెందుల నియోజ కవర్గం సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో చిన్నయ్య, తహసిల్దార్ నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ రాముడులు బూతు స్థాయి అధికారులు సూపర్వైజర్లకు ఎస్.ఐ.ఆర్2002 మ్యాపింగ్ కు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ బిఎల్ఓ లు బాధ్యతాయు తంగా పనిచేయాలన్నారు. 2002 ఎస్.ఐ.ఆర్ ఓటర్ జాబితాతో తాజా ఓటరు జాబితాను కంపేర్ చేసుకుని ఓటర్ల జాబితాపై కామన్గా ఉన్న పేర్లు పక్కన పెట్టాలని అన్నారు. తదుపరి రోజులలో 2002 తర్వాత కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న ప్రతి ఓటరు వివరాలు క్షేత్రస్థాయిలో వెరిఫై చేయాల్సి ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధి, ప్రస్తుత పోలింగ్ కేంద్రాల పరిధి మ్యాచ్ చేసుకుంటూ ఓటరు జాబితా వెరిఫై చేయాలని, ఈ ప్రక్రియను కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్ అంటామని అన్నారు. 2002 లో జరిపిన ఎస్.ఐ.ఆర తరువాత ఓటు హక్కు సంక్రమించిన ప్రతి ఒక్కరి వివరాలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఓటర్ల మ్యాపింగ్ లో నిర్లక్ష్యం వహించిన బిఎల్ఓ లపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాపింగ్ 25 శాతం లోపు ఉన్న వాళ్లకు ఛార్జ్ మెమో లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వెంకట్ రెడ్డి,ఆర్ఐ షేక్షావల్లి, రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**నందలూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**



మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో సంఘాలు మరింత చురుకుగా వ్యవహరించాలని జె డ్పీహెచ్ఎస్ పాటూరు ప్రధానోపాధ్యాయులు మాధవి లత అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లక్ష్మీకాంతమ్మకు సోమవారం పాఠశాలలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాధవి లత మహిళా ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమానికి సంఘం గట్టిగా అడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివశంకర్ రెడ్డి, షఫీ ఉల్లా, చలపాటి నరసింహారావు, సుదర్శన్ రాజు, కిరణ్బాబు, సుస్మిత, శైలజ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీభువన విద్యాలయం విద్యార్థుల ప్రతిభ





కార్యక్రమంలో పాల్గొన్న శ్రీభువన విద్యాలయం విద్యార్థులు

**పీలేరు డిసెంబర్ 8 ప్రభాతవార్త:**

4వ విజ్ఞానోత్సవంలో పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు తమ ప్రతిభను చాటారని కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపాల్ గుణ లక్ష్మి తెలిపారు. తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్, బాలోత్సవం సంయుక్త ఆధ్వర్యంలో రీజినల్ సైన్స్ సెంటర్లో రెండు రోజుల పాటు 4వ పిల్లల విజ్ఞానోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ విజ్ఞానోత్సవంలో భాగంగా సైన్స్ ఫెయిర్, సైన్స్ డ్రామా, ఐడియాథోన్ వంటి పలు పోటీలు నిర్వహించగా, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో తమ శ్రీభువన విద్యాలయానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని చెప్పారు. 'ఐడియాథోన్' పోటీలో కారుణ్య ప్రతిభ చాటి బహుమతి సాధించగా, సైన్స్ ఎక్స్పోలో అక్షర, తీర్థ రెడ్డి తమ వినూత్న సైన్స్ నమూనాలతో జడ్జీలను ఆకట్టుకొని మొత్తం మూడు పోటీల్లో రెండు బహుమతులు కైవసం చేసుకున్నారని తెలియజేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు ఇటువంటి విజ్ఞానోత్సవాలు ఎంతో దోహదపడతాయని వారన్నారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించడం గర్వకారణమని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను వారు ప్రత్యేకంగా అభినందించారు.

## ఇల్లు కట్టుకోలేని వారికి మరో అవకాశం

**పీలేరు డిసెంబర్ 8 ప్రభాతవార్త;**

గత ప్రభుత్వ హయాంలో ఇల్లు మంజూరై కట్టుకోలేకుండా వదిలేసిన పేదలకు ప్రభుత్వం తోడుగా నిలిచిందని తహసిల్దార్ శివకుమార్ అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు గృహ నిర్మాణ శాఖ అధికారులతో సోమవారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పీలేరు మండల వ్యాప్తంగా 40 లేఔట్లలో 15 వేల పైచిలుకు ఇల్లును మంజూరు చేసిందన్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు విధిగా నిర్మాణాలు చేపట్టాలని, అలా చేపట్టకుండా వదిలేస్తే ఇంటి స్థలం రద్దుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని స్పష్టం చేశారు. అలా కాకుండా ప్రభుత్వం ఇల్లు కట్టుకోలేని వారికి ఆదనంగా బిల్లులు మంజూరు చేయిస్తూ మరోసారి అవకాశం ఇచ్చిందని అన్నారు. ఈ క్రమంలోనే పీలేరు మండల వ్యాప్తంగా ఉన్న పీఎం ఈ వై ఎన్టీఆర్ కాలనీలో ఇప్పటికీ నిర్మాణాలు చేపట్టని ఖాళీ స్థలాలను గుర్తించామన్నారు. ఈ స్థలాల్లో సంబంధిత లబ్ధిదారులతో మ్యాపింగ్ చేసే కార్యక్రమాన్ని చేపట్టామని తహసిల్దార్ చెప్పారు. మంజూరైన ఇళ్ల స్థలాలను మ్యాపింగ్ చేయించుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అనంతరం నిర్మాణాలు చేపడితే శాఖాపరమైన బిల్లులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతాను తహసిల్దార్ శివకుమార్

## దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

**ముద్దనూరు,డిసెంబర్ 08 ప్రభాతవార్త :**



సహకార సంఘం ఉద్యోగస్తుల దీర్ఘకాలిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మంచి మనసుతో జీవోల రూపంలో ఇస్తే అమలు పరచాల్సిన అధికారులు అమలు పరచక చిన్న ఉద్యోగస్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన జీవో 36ను అమలు చేయకుంటే రాష్ట్రస్థాయిలోని ఉద్యోగుల ఆధ్వర్యంలో సమ్మె బాట పడతామని సోమవారం నాడు డిసిసి బ్యాంక్ కార్యాలయం ఎదుట జిల్లా సహకార సంఘం కార్యదర్శి రత్నం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ కు ఉద్యోగస్తుల సమస్యలపై వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.